శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## 142 మిలియన్ కేజీల పొగాకు పంట సాగుకు అనుమతి



**మర్రిపాడు, ఆగస్ట్22 ప్రభాతవార్త:** 2023-24 పొగాకు పంట కాలానికి పొగాకు బోర్డు 142మిలియన్ కేజీల పొగాకు పంటను సాగుచేసేందుకు అనుమతినిచ్చిందని డిసిపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్ర నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. 2023-24 పంటకాలానికి ఎస్ఎల్ఎస్ 48.33మిలియన్‌కేజీలు పొగాకు పండించేందుకు అనుమతి ఇచ్చారన్నారు. ఒక పొగాకు బ్యారన్‌కు అనుమతించిన విస్తీర్ణం 2.90 హెక్టార్లు, పంటపరిమాణం 3650కిలోలు, బారన్ రిజిస్ట్రేషన్లు రెన్యువల్ సెప్టెంబర్ 6వ తేదీ నుండి ప్రారంభిస్తారన్నారు. సాధారణ రుసుము, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా సెప్టెంబర్ 6నుండి అక్టోబర్ 26వ తేదీ వరకు , 100రూపాయల అపరాధరుసుముతో నవంబర్ 9వరకు, 400రూపాయల అపరాధ రుసుముతో నవంబర్ 20వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించి అప్లికేషన్‌లు స్వీకరిస్తారన్నారు. 2023-24 పంట కాలానికి గాను పొగాకు బారన్లు , లైసెన్సులు అమ్మేందుకు ఇనుమతిలేదన్నారు. పొగాకు బోర్డు ద్వారా అధికారిక కౌలుకి మాత్రమే అనుమతించబడుతుందన్నారు. రైతులు పొగాకు పంటను అనుమతికిమించి సాగుచేస్తే ధరలు తగ్గే ప్రమాదం ఉందన్నారు. అధిక ధరకు బారన్, పొలం కౌలుకు తీసుకొని పొగాకు పంటను సాగుచేయడం రైతులు నష్టపోతారని రాజశేఖర్ తెలిపారు.

## స్వచ్ఛ నెల్లూరు సాకారానికి సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 22,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికబద్దంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి ప్రజలంతా సహకరించాలని కమీషనర్ వికాస్ మర్మత్ కోరారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మూలాపేట ఈఎస్ఆర్ఎం పాఠశాల, వాకర్స్ రోడ్డు, బట్వాడీ పాలెం, పోలీసు క్వార్టర్స్, సీఏఎం పాఠశాల, కోటమిట్ట మెయిన్ రోడ్డు, కలెక్టర్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమీషనర్ మంగళవారం ఉదయం 6.45 గంటలకు పర్యవేక్షించారు. డివిజన్‌ల పరిధిలోని స్థానిక సమస్యలపై అందుకున్న ఫిర్యాదులను కమీషనర్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడిక తీత పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ సీల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపునిర్వాహకునికి జరిమానా విధిస్తామని కమీషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి, సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జనహిత వాత్సల్య విద్యార్థి సాయికి దక్కిన ఐఐటి సీటు



**నెల్లూరుటౌన్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** జనహిత వాత్సల్య అనాథ చిన్నారుల, వృద్ధుల ఆశ్రమం విద్యార్థి సాయి భువనేశ్వర్‌లోని ఐఐటి(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ)లో సీటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయికి శ్రీ జనహిత వాత్సల్య నిర్వాహకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.సాంబశివరావు నేతృత్వంలో ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకర్‌రావు, మానసేవయే మాధవసేవ నిర్వాహకులు అరవ పరిమళలు శాలువా గప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. సుధాకర్‌రావు మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిని కోల్పోయి నిరాదరణకు గురైె వాత్సల్య సంబంధిత భారతీయ విద్యా వికాస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివి, అనంతరం ఇంటర్ పూర్తి చేసి దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఐఐటీ భువనేశ్వర్‌లో ఇంజనీరింగ్ సీటు సాధించడం గొప్ప విషయన్నారు. మిగతా విద్యార్థులకు ఇది ఒక ప్రేరణ అన్నారు. సాయికి ట్రాలీబ్యాగ్, కొత్త బట్టలు, రూ.6వేల నగదును సేవా టీం నిర్వాహకులు అరవ పరిమళ, రాఘవ, విశ్వనాథం, ఆర్.ఇందిర, కోలా రవి, ముత్యాల శ్రీనివాసులు, బి.విజయమ్మ, సురేష్, అక్షయ అందజేశారు.

## పెయ్యదూడల పథకంతో మేలుజాతి పశువుల అభివృద్ధి



**కోవూరు , ఆగస్టు22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అంతరించిపోతున్న పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచడమే కాకుండా మేలుజాతి పశువుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల ప్రాంగణంలో మంగళవారం పెయ్యదూడల ఉత్పత్తి పథకంలో భాగంగా పశువుల ప్రదర్శన, గర్భకోశవ్యాధుల ఉచిత శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరానపటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పాడి రైతులకు కేవలం పెయ్యదూడలు మాత్రమే పుట్టేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 60 వేల పెయ్యదూడలు పుట్టాలని, రైతన్నకు లక్ష్మీకళ పట్టాలని ఈ లక్ష్యాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ఒక వీర్యనాళిక 1350 అవుతుందని, ఇందులో 850 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ భరించి కేవలం రైతు నుంచి 500 రూపాయలు మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒకవేళ పెయ్య దూడలు పుట్టకపోతే రైతు కట్టిన 500 తిరిగి రైతుకే చెల్లించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేందుకు పాడి రైతులకు 5 నుంచి 10 లక్షల మేర రుణాలు ఇవ్వాలని ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని వైజాగ్, కర్నూల్, ప్రాంతాల్లో మేలుజాతి పశుఉత్పత్తికి గానూ ప్రయోగాలు చేపట్టేందుకు 80 లక్షలతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గుంటూరు జిల్లాలోని ముప్పాళ్ల, కావలి రూరల్‌లోని ప్రాంతాలను ఏపీఎల్‌డీఏ ద్వారా దత్తత తీసుకుని పెయ్యదూడల ఉత్పత్తికి గానూ దర్భం దశ దాల్చినప్పటి నుంచి ఈనేంతవరకు అయ్యే ఖర్చులను ఏపీఎల్‌డీఏ భరిస్తుందన్నారు. గుంటూరు జిల్లాలోని ముప్పాళ్ల గ్రామంలో గర్భం దాల్చిన ఆవులకు రైతులు సీమంతాలు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి అవకాశాలను రాష్ట్రంలోని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ అదనపు ఆదాయాన్ని ఘననీయంగా పెంచుకోవాలన్నారు ప్రతి ఇంటిలో గోవు పెంచాలన్నదే సంస్థ ప్రధాన ధ్యేయమన్నారు. అదేవిధంగా పాడి రైతులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న వారి ఆదాయాన్ని ఘననీయంగా పెంచడమే కాకుండా కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా మేలుజాతి పెయ్యదూడలను ఉత్పత్తి అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంఘం మరింత లాభాల బాటలో పయనించేలా ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో రాష్ట్ర పశు గణాభివృద్ధి సంఘంకు సంబంధించి నంద్యాల, వైజాగ్, బనవాసి ప్రాంతాల్లో ఆంబోతు వీర్యాన్ని వృద్ధి చేసే కేంద్రాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని పశు వైద్య కేంద్రాలకు వీర్యం ఈ మూడు కేంద్రాల నుంచే సరఫరా అవుతుందన్నారు. ప్రస్తుతం వీర్యం తయారీలో ఖర్చు ఎక్కువగా ఉందని, దానిని పూర్తిగా తగ్గించి వీర్య ఉత్పత్తిని ఘననీయంగా పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని పశు గణాభివృద్ధి సంఘంకు సంబంధించి ప్రస్తుతం ఉన్న స్థలాలను అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ సహకారంతో తగు చర్యలు తీసుకునేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. వీటితో పాటు కోవూరు నియోజకవర్గంలోని కోవూరు, ఇందుకూరుపేట, బుచ్చిరెడ్డిపాలెం మండలాల్లో ఈ పథకం కింద గ్రామాలను ఎంపిక చేసి లింగ నిర్ధారిత వీర్యంతో ఆడ దూడలు, ముర్రాజాతి, జర్సీ, హెచ్ఎఫ్ క్రాస్, గిర్ మరియు సాహివాల్ జాతి పశువుల అభివృద్ధితో పాల ఉత్పత్తిని పెంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులకు పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేలా అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇటువంటి అవకాశాలను రాష్ట్రంలోని పాడి రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సోమయ్య మాట్లాడుతూ ఈ పథకం కింద చూలు కట్టిన పశువులకు గర్భకోశవ్యాధుల శిబిరం, 3 వేల పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా చూలు కట్టించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, డాక్టర్ చంద్రమోహన్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, పశువైద్య సిబ్బంది, సహాయకులు ఉన్నారు.

## బీరంగుంట సచివాలయానికి విచ్చేసిన అసిస్టెంట్ కలెక్టర్

**అల్లూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త** పంచాయతీలపై ఆచరాణ్మత శిక్షణ పొందుటకు బీరంగుంట సచివాలయానికి అసిస్టెంట్ కలెక్టక్ వి.సంజనాసింహా విచ్చేశారు. పంచాయతీ పరిపాలనపై ఈ నెల 26వ తేది వరకు గ్రామ పంచాయతీలో వుండి పంచాయతీ పరిపాలనపై రోజు వారి శిక్షణ పొందు తా రు. శిక్షణ పొందుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.శ్రీదేవి తెలి పారు. జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి స్థానిక సుపరిపాలనలోని గ్రామ పంచాయతీ వ్యవస్థ తీరుతెన్నులు, నిధులు కేటాయింపు, గ్రామ పంచాయతీ పరిపాలనలో పంచాయతీ సెక్రటరీ విధులు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. తహాశీల్దార్ చంద్రశేఖర్, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, పంచాయతీ కార్యదర్శి నాగవేణు, సర్పంచ్ కవిత పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి





**వెంకటాచలం ఆగష్టు 22 ప్రభాతవార్త** గొలగమూడి ఆరాదనోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అదికారులు అశ్రమ కమిటి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ అదికారులకు సూచించారు.మంగళవారం గొలగమూడి భగవాన్ వెంకయ్య స్వామిని అశ్రమానికి కలెక్టర్ హరి నారాయణన్ దర్శించారు.వివో బాల సుబ్రహ్మణ్య కలెక్టర్‌కు అలయంలో త్రప్యేక పూజాలు నిర్వహించి శాలువతో సన్మానించి తీర్ద ప్రసాదాలను అందజేశారు.అనంతరం అశ్రములో ఆరాదాన ఉత్సవాలకు భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను వివో కలెక్టర్‌కు వివరించారు.ఈనెల 24న ఆరాధ మహోత్సముు,రథోత్సము సందర్బంగా అదిక సంఖ్యలు వచ్చే అవకాశము ఉండముతో భక్తులు ప్రవేశ మార్గలు, క్యూలైన్లు, దుకాణాలు ఏర్పాటు ట్రాపిక్ సమస్య లేకుండా చూడలని డిఎస్పీ విరాంజనేయరెడ్డి సూచించారు.అన్నదాన సత్రంలో కలెక్టర్ అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అయన వెంట నెల్లూరు ఆర్డీవో మలోల,తహాశీల్దార్ కృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 22,ప్రభాతవార్త** పూర్తి స్థాయి ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ కోరారు. స్థానిక కార్పొరేషన్‌లోని కమీషనర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై కమీషనర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. సమీక్షలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కమీషనర్ సూచించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నారని, పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు వారికి సంపూర్ణంగా సహకరించినట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించగలమన్నారు. స్వయంగా క్లయిములు అందించిన వారికి తప్పనిసరిగా రసీదులు జారీ చేయాలని తెలియజేశారు. రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంటును నియమించాలని కోరారు. బీఎల్ఓలు ఇంటింటికి తిరిగి ముందస్తు ఓటర్ల జాబితా పనులను పూర్తి చేయనున్నారని వివరించారు. అర్హులైనప్పటికి ప్రస్తుత ఓట్ల జాబితాలో నమోదు కాని వారు ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటర్లుగా నమోదు కావాల్సిన వారు, నివాసం మారిన వారు, ఇటీవల మరణించిన వారి సమాచారాన్ని సేకరించి ఓటర్ల జాబితాలో తప్పులను సరి చేస్తున్నామని కమీషనర్ ప్రకటించారు. 21సంవత్సరాలు దాటినా కూడా ఇప్పటి వరకు ఓటు నమోదు చేయించుకోని వారిని ప్రత్యేకంగా విచారించాలని, 80 సంవత్సరాలు దాటిన ఓటరులను ప్రత్యక్షంగా విచారించాలని, అదే విధంగా ఒకే ఇంట్లో పదిమందికి పైగా ఓటర్ల సంఖ్య నమోదు అయినట్లయితే అలాంటి వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎక్కడైనా పోలింగ్ స్టేషన్లు మార్పు చేయవలసి ఉన్న, ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా సమస్యలు ఉన్నా ఏఈఆర్‌ఓల దృష్టికి తీసుకురావాలన్నారు. ఒకే ఇంటికి సంబంధించిన కుటుంబ సభ్యుల ఓట్లు వేరు వేరు పోలింగ్ బూత్‌లలో కాకుండా ఒకే పోలింగ్ బూత్‌లో ఉండే విధంగా జాబితాలో మార్పు చేర్పులు చేస్తున్నామని కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టీడీపీ-భువనేశ్వరి ప్రసాద్, సుబాహాన్ భాషా, సీపీఎం- కత్తి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ఏఈఆర్‌ఓలు దేవీ కుమారి, నిర్మాలనందబాబా, శ్రీనివాసులు, ధనుంజయరెడ్డి, దశయ్య, ఈడీటీ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై నృసింహునికి క్షేత్రోత్సవం





**పెంచలకోన(రాపూరు),ఆగష్టు 22ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో మంగళవారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి స్వర్ణ గరుడోత్సవం నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం 4 గంటలకు స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి, చందనాలంకారం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పుష్పాలంకారము, విశేష నృసింహ హోమం నిర్వహించారు.


ఉదయం 10 గంటలకు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పలు రకాలైన పుష్పాలతో ఆలంకరణ నిర్వహించి స్వామి వారికి ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మద్య,మంగళవాయిద్యాలతో స్వామి వారికి స్వర్ణ గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మొదేపల్లి పెంచల నాయుడు,వారి ధర్మపత్ని ఇందిరాలు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన , వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్దన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి,మధు స్వామి తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి జగనన్న పెద్ద పీట



**ఆత్మకూరు, ఆగస్ట్ 22ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వైఎస్ఆర్ క్రాంతి పథం సంఘ్మఇత్ర కార్యాలయంలో మంగళవారం పొదుపు మహిళలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి పొదుపు మహిళలు, అధికారులు ఘనస్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికోసం ముఖ్యమంత్రి తాను అధికారం చేపట్టినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా మహిళల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసి తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేశారన్నారు. గత ప్రభుత్వంలో పొదుపు మహిళలకు చేస్తానన్న రుణమాఫీలో మిగిలిన మొత్తాన్ని కూడా వడ్డీతో సహా ముఖ్యమంత్రి చెల్లించి ప్రతి అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలిచారన్నారు. మహిళలు ఈసంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాల అభ్యున్నతికి అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు జగనన్న అమలు చేస్తున సంక్షేమ పథకాలనే అందిస్తామంటూ ముందుకు వస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దని , ముఖ్యమంత్రి జగన్న వెంటే నడుద్దామన్నారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ క్రాంతి పథంలో పనిచేసే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 23శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యోగులతో కలసి ముఖ్యమంత్రి జగన్మోహరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కట్‌చేసి వారందరితో కలసి ఆనందాన్ని పంచకున్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై కొలువుదీరిన వెంకయ్య స్వామి



**వెంకటాచలం ఆగస్టు 22 ప్రభాతవార్త** ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గొలగమూడి వెంకయ్య స్వామి మంగళవారం ఉదయం అశ్వ వాహనంపై కొలువుదీరి గ్రామంలో విహరించారు.ఇంద్ర దనస్సును కల్పించే విదంగా ఉన్న పూలతో అలకరించి అశ్వ వాహనంపై కొలువైన వెంకయ్య స్వామి గ్రామంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.భక్తులు అనంద పరవశంలో మునిగిపోయారు. ఓం నారాయణ, ఇది నారాయణ అంటూ భక్తులు చేసిన భజన నడుమ స్వామి ఊరేగింపు అత్యంత భక్తి శ్రద్దలతో సాగింది.అంతులేని కోర్కేలకు కళ్ళాలు వేయాలంటూ స్వామి వారు అశ్వ వాహనంపై ఆసీనులై చెబుతున్నట్లు భక్తులు ఆధ్యాత్మిక అనందానికి లోనయ్యారు.అశ్వవాహన సేవకు ఉబయకర్తలుగా నెల్లూరు గుదె శ్రీధర్,అరుణమ్మ దంపతులు వ్యవహరించారు.

**పెద శేష వాహనంపై స్వామి**

మంగళవారం రాత్రి వెంకయ్య స్వామికి విద్యుత్ కాంతుల నడుమ పెద శేష వాహన సేవను కనుల పండుగా సాగింది.బాణా సంచా,కోళాటాలు భజనలు నడుమ స్వామికి వైభవంగా పెద శేష వాహన సేవ నిర్వహించారు ఉబయకర్తలుగా ఈదూరు రామమోహన్‌రెడ్డి,సుప్రియ రామ్ ప్రథీప్‌రెడ్డి, లక్ష్మి శర్వాణి వ్యవహరించారు.అరాదన ఉత్సవాల్లో భాగంగా నేడు ఉదయం సింహ వాహన సేవ,రాత్రి గరుడ వాహన సేవను నిర్వహించనున్నారు.

## విద్యార్ధులకు గుణాత్మక విద్యను బోధించాలి



**కలువాయి ఆగష్టు 22 ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యార్ధులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకార్యాలను దృష్టిలో వుంచుకొని విద్యార్ధులకు మంచి గుణాత్మక విద్యను ఉపాధ్యాయులు బోదించాలని మండల విద్యాధికారి -2 జి శేషగిరిరావు పేర్కున్నారు. మండలంలోని తెలుగురాయిపురం పాఠశాలను మంగళవారం ఈ సందర్బంగా ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో సిసిఇ పద్దతిలో జరుగుతున్న బోధన, విద్యార్ధుల ప్రగతి, సిబిఏ-1 పరీక్ష పలితాలు విశ్లేషించారు. విద్యార్దులు పాఠశాలలో సాదన వర్క్‌బుక్స్ వీటితోపాటు అన్ని తరగతులు ఆయన పరిశీలించారు. పాఠశాలలో మెను ప్రకారం జరుగుతున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును విద్యార్ధులకు అందిస్తున్న పరిశుభ్రమైన ఆహారాన్ని ఆయన పరిశీలించి పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు జివి మురళీకృష్ణా, ఆర్‌వి కృష్ణారెడ్డి, డి వినోద్, వీరేంద్ర, లావణ్య, సిఆర్‌పి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## సంగం కావలి కాలువ వద్ద రైతుల ఆందోళన



**సంగం ఆగష్టు 22 ప్రభాతవార్త:** సంగంలో కావలి కాలువ వద్ద రైతులు ఆందోళనకు దిగారు. కావలి కాలువ కింద ఆయకట్టు ఉన్న సంగం రైతులకు సాగునీరు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు మొదట కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం సాగునీరు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. రోజుమార్చి రోజు సాగునీరు ఇవ్వాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంగం ఆనకట్ట వద్దనుండి ప్రారంభమైన కావలి కాలువ మా పొలా మద్య వెలుతుంటే మాకు హక్కులేదని చెప్పడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అధికారులు రెండు రోజుల కొకసారి లింకులు తీసుకొని వెళ్లడం ఏమిటని వారు ప్రశ్నించారు. సంగం రైతుల పట్ల వివక్షత చూపుతు ఇబ్బందులు పెడుతన్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో అధికారులు, నాయకులు స్పందించి మా పొలాలు అన్ని పండించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో సంగం మండలం కావలి కాలువ కింద ఉన్న రైతులు పాల్గోన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటు నిరసన



**కలువాయి ఆగష్టు 22 ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాల నుండి సర్వశిక్ష అభిమాన్ ప్రస్తుతం సమగ్ర శిక్ష పాఠశాల విద్యాశాఖ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలంటు రెండు రోజుల నుండి నిరసన కార్యక్రమాన్ని ఎంఆర్‌సి నందు సిఆర్‌పిలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాధయాత్రలో ఇచ్చిన హామి మేరకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన వేతనం చెల్లించాలని ప్రతి నెల ఒకటో తేదికి జీతం చెల్లించాలని అదే విధంగా రెగ్యులర్ చేయాలని సిఆర్‌పిలు ఈ సందర్బంగా నినాదాలు చేశారు. రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్ట అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ పెడరేషన్ జెఎసి రాష్ట్ర కమీటి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష నందు పనిచేస్తున్న అన్ని విబాగాల సిబ్బంది బోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

## డిఎస్పీ వెంకట రమణను సత్కరించిన హ్యాపీ సేవా సంస్థ



**కావలి రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కావలి డిఎస్పీ వెంకట రమణ స్వాతంత్ర దినోత్సవం నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డును అందుకున్న సందర్బంగా హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయనను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, జాయింట్ సెక్రటరీ మారుబోయిన నాగరాజు, సంస్థ సలహాదారులు చేవూరు ప్రభయ్య, షేక్ చానాబాయ్ (పూలమార్కెట్), సభ్యులు ముడిగండ్ల మాలకొండారెడ్డిలు డిఎస్పీని కలిసి దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రేమ విఫలంతో యువతి ఆత్మహత్య



**నెల్లూరు క్రైమ్, ఆగష్టు 22,ప్రభాతవార్త** నగరంలోని వేదాయ పాలెం రైల్వే స్టేషన్ సమీపంలో యువతి మృతి చెందింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృత దేహాన్ని పరిశీలించిన రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ హరిచందన మాట్లాడు తూ సంఘటనా స్థలంలో తమకు దొరికిన ఆధారాలను బట్టి మృ తురాలు గాయత్రినగర్‌కు చెందిన హిమబిందు(28)గా గుర్తించినట్లు తెలిపారు. యువతి తమ ప్రేమ విఫలంకావడంతోనే ఆత్మహత్య చేసు కునే ఉద్దేశంతో రైలు కిందపడి మరణించిందని తమ దర్యాప్తులో తేలిందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ సీజ్ చేసిన సెబ్ అధికారులు



**ఇందుకూరుపేట, ఆగష్టు 22,ప్రభాతవార్త :** ముదివర్తిపాలెం గ్రామ పెన్నా నది పరివాహక ప్రాంతంలోని ఇసుకను మంగళవారం అక్రమగా తరలిస్తుండగా ట్రాక్టర్ నెంబరు ఏపీ 39 యుఎస్1596ను నడుపుతున్న అదే గ్రామానికి చెందిన ఎస్.సందీప్‌ను సబ్‌స్టేషన్ హౌస్ ఏం.బాలకృష్ణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్‌చేశారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ బాబు, సతీష్, కానిస్టేబుల్ రామకృష్ణలు పాల్గొన్నారు.

# చెరువులో నీరు లేకుండా వదిలివేసిన వారిపై చర్యలు తీసుకోండి



**సైదాపురం, ఆగష్టు 22,ప్రభాతవార్త :** మండలంలోని పొక్కందల గ్రామంలో చెరువులో ఉన్న సాగునీటిని తూము ద్వారా బయటకు వదిలేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఇరిగేషన్ ఏఈ చెన్నయ్య మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలుగుగంగ కాలువ ద్వారా చెరువుకు నీరు చేరి కలుజు పారుతుందని ఈ చెరువు కింద 77ఎకరాల్లో వరి సాగుకు రెండో పంట వేసేందుకు రైతులు దుక్కిదున్ని పొలాలను సిద్ధం చేసుకున్నారని ఏఈ తెలిపారు. నిండుగా చెరువులో నీరు లేకుండా ఆ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆదివారం రాత్రి తూము దగ్గరకు వెళ్లి తూమును ఎత్తివేయడంతో చెరువులో ఉన్న నీరంతా వృధాగా బయటకు వెళ్లిపోయిందని తెలిపారు. దీంతో చెరువులో ఉన్న నీరు మొత్తం బయటకు వెళ్లిపోవడంతో రైతులు ఆందోళన చేసి ఇరిగేషన్ ఏఈ చెన్నయ్యకు ఫిర్యాదు చేయడంతో చెన్నయ్య చెరువును పరిశీలించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రైతులకు చెరువులో తాగునీరు లేకుండా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## గోమాతలకు ప్రత్యేక పూజలు

**కోవూరు,ఆగస్టు22 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న ప్రాంతీయ పశు వైద్యశాలలో మంగళవారం పెయ్యదూడల ఉత్పత్తి పథకంలో భా గంగా లింగ నిర్ధారిత వీర్యం ద్వారా చూలు పశువుల ప్రదర్శన మరియు గర్భకోశ వ్యాధుల ఉచిత చికిత్స శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంగణంలోని గోవులకు , పశువులకు, దూడలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి సాంప్రదాయబద్దంగా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాడి రైతులకు మినరల్ మిర్చర్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణ మౌర్య, డాక్టర్ చంద్రమోహన్, కోవూరు ఏవీహెచ్ స జ్జాద్, పాడి రైతులు, పశు సహాయకులు ఉన్నారు.



# జిబికెఆర్ ఎస్టీకాలనీ లో ఉచిత వైద్యశిబిరం



**వింజమూరు, ఆగస్ట్22ప్రభాతవార్త:** వింజ మూరులోని జిబికెఆర్ ఎస్టీకాలనీలో మంగళవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ నేతృత్వంలో ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్యరథం ద్వారా మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ఆప్రాంతంలో జరుగుతున్న వైద్యశిబిరాన్ని సందర్శించి వైద్యులందిస్తున్న సేవలగురించి తెలుసుకున్నారు. ఉచితంగా మందులు, పరిక్షలు అందిస్తున్నారా అని ప్రజలనడిగి తెలుసుకున్నారుఈ .సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని 8మండలాల్లో ప్రతి గ్రామంలో ఉచిత వైద్యసేవలతోపాటు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నా మన్నారు. టిడిపి మహిళా నాయ కురాలునూతలపాటి జయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జడ్పీలో ఏపీజీపీ బ్రాంచి మేనేజర్స్ బిజినెస్ కాన్ఫరెన్స్

**నెల్లూరు అర్భన్, ఆగష్టు 22, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ రాకేష్ కాశ్వేప్ ఆధ్వర్యంలో నెల్లూరు రీజియన్ పరిధిలోని అర్భన్, సెమీ అర్భన్ బ్రాంచి మేనేజర్ల బిజినెస్ కాన్ఫరెన్స్ జరిగింది. జూలై నెలలో బ్యాంక్ అందించిన వివిధ రుణాలు అస్సెట్ డిస్టర్బ్సున్ కార్యక్రమంలో కార్లు, ట్రక్కర్, ఆటోలు, మినీ వ్యాన్‌ల సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పడే గెట్ వార్, రీజనల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు తదితర ఏపీ జీపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మేకపాటిని నిలదీసిన సర్పంచ్

**వింజమూరు, ఆగస్ట్22ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీలో జరుగుతున్న గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 1వ సచివాలయ పరిధిలో 2వ రోజు గపడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజగోపాల్‌రెడ్డి సర్పంచ్ సృజన నివాసం వద్దకు వచ్చారు. ఆసమయంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పంచాయతీ పాలన భేషుగ్గా జరుగుతుందని ప్రశంసిస్తుండగా సర్పంచ్ మేకపాటిని తన నివాసంలోకి రావాలని ఆహ్వానించడంతో మేకపాటి అక్కడే గడపగడపకు కార్యక్రమంలో కరపత్రాలను అందిస్తున్న సమయంలో ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం పంచాయతీలో జరుగుతున్న గడపగడపకు కార ్యక్రమానికి తనను ఎందుకు ఆహ్వానించలేదని అడుగుతుండగా అక్కడే ఉన్న కొంతమంది నేతలు ఏదో సర్దిచెప్పే ప్రయత్నం చేయడంతో సర్పంచ్ మేకపాటిని గట్టిగా నిలదీశారు. తనను ఇటీవల పలు చోట్ల నాయకులు అవమానిస్తున్నారన్నారు. ఈ విషయమై 'ప్రభాతవార్త' సర్పంచ్‌ను వివరణకోరగా ఇటీవల ఆగస్ట్ 15న 1వ సచివాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసేందుకు వెళ్ళగా అక్కడ కూడా జెండాను ఎగురవేయనీయకుండా ఎంపిటిసి సభ్యులు తానే జెండాను ఎగురవేస్తానని చెప్పడంతో వివాదానికి దిగకుండా వెనుతిరిగానన్నారు. నియోజకవర్గంలో అతిపెద్ద మండలమైన వింజమూరుకు సర్పంచ్‌గా ఎన్నికల్లో ఎన్నో వడిదుడుకులకు ఎదుర్కొని పార్టీ తరపున పోటీ చేసి గెలిచానన్నారు. పంచాయతీ పరిధిలో 5సచివాలయాలుండగా ప్రభుత్వకార్యక్రమం అయినా తనను ఆహ్వానించక



పోవడం మండలంలోని నేతలు ఒక పనిగట్టుకొని తనసుదూరంపెడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**ఉలవపాడు, ఆగస్టు22,ప్రభాతవార్త:** ఉలవపాడు దక్షిణ బైపాస్ జాతీయ రహదారిపై మోటార్ సైకిల్ ప్రమాదం చోటు చేసుకుంది.

మామిడి కర్రలోడుతో జాతీయ రహదారిపై వెళ్తున్న ట్రాక్టర్ నుండి మామి డిమొద్దు జారి కింద పడటంతో వెనుక వస్తున్న ఏలూరుపాడు గ్రామానికి చెందిన అంకయ్య(45) తన మోటార్ సైకిల్ ఢీకొనడంతో పట్టుతప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన వ్యక్తిని 108లో ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. కర్రలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ యజమానుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అదేవిధంగా చీమకుర్తి నుండి రామాయపట్నం పోర్టుకు బండరాళ్లను తరలిస్తున్న టిప్పరు నుండి రాళ్లు జారి రోడ్డుపై పడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**కందుకూరు, ఆగస్టు22, ప్రభాతవార్త:** మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా కందుకూరు స్థానిక కోవూరు రోడ్డులో ఉన్కన మానసిక విక లాంగుల పాఠశాలలో కేక్ కట్‌చేసి పిల్లల కు అన్నదానంతో పాటు సరుకులు పం పిణీ చేశారు. సీనియర్ ఫ్యాన్ కె.రమే ష్, పట్టణ చిరంజీవి యువత అధ్యక్షులు దండే రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం నిర్వహించారు. సాయంత్రం స్థానిక యువరాజ్ థియేటర్ నందు అభిమా నుల సమక్షంలో చిరంజీవి జన్మదిన వేడుకలు కేక్ కట్‌చేసి, బాణా సంచా కాల్చి, ప్రేక్షకులకు స్వీట్లు పంపిణీ చేసితమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.హరిబాబు, బుడ్డు, పి.వంశీ, సాయిచంద్, మహేంద్ర, సాయికళ్యాణ్, నవీన్, మణి, సాయిరాం, మనోజ్, మేఘనాధ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న 26 మద్యం బాటిళ్లు పట్టివేత

**కావలి రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలోని బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన మొగిలి శివయ్య మంగళవారం ముసునూరు నుండి బాలకృష్ణారెడ్డినగర్‌కు 26 మద్యం బాటిళ్లు అక్రమంగా తరలిస్తుండగా కావలి రూరల్ ఎస్ఐ సుమన్, సిబ్బంది పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ట్రైసెకిళ్ళను పంపిణీ చేసిన శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు ఆగస్టు 22, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో పి కృష్ణారెడ్డి సహకారంతో రెండు ట్రైసైకిళ్ళను నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దివ్యాంగులకు మంగళవారం అందచేశారు. గతంలో శ్రీధర్‌రెడ్డి కొన్ని ట్రస్టులు, దాతలు, తన సొంత నిధులతో 665 మందికి సైకిళ్ళను అందించడం జరిగింది.

## పాతబిట్రగుంట సాయిమందిరంలో అన్నదానం



**బిట్రగుంట, ఆగస్టు 22 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంటలోని శ్రీ షిర్డీ శేషసాయిమందిరంలో మంగళవారం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుటూరి వెంకట సుబ్బయ్య రెండవ వర్ధంతి సందర్భంగా అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్గీయ ఉప్పుటూరి వెంకట సుబ్బయ్య కుమారులు డిఎస్పీ నాగరాజు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉప్పుటూరు సుధాకర్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందిర వ్యవస్థాపక అధ్యక్షులు కె.బ్రహ్మానందం మాట్లాడుతూ వెంకట సుబ్బయ్య కొండబిట్రగుంట దేవస్థానానికి ధర్మకర్తల మండలి చైర్మనే గాక గ్రామ సర్పంచ్‌గా ఎన్నో సేవలందించారని వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదానం, వస్త్రదానం చేయడాన్ని ఆయన ప్రశంసించారు.

## అమరా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీర్ణోద్ధరణ పనులు



**బిట్రగుంట, ఆగస్టు 22 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలో స్వర్గీయ అమ రా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమా రు రెండున్నర లక్షల రూపాయలతో శ్రీ మహ లక్ష్మి దేవస్థాన జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసినట్లు ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద్‌సాగర్ తెలిపారు. గ్రామస్తులు గ్రామంలో వివాహం చేసుకునే ముం దు పెళ్లి కుమారుడు మహలక్ష్మమ్మ గుడికి వెళ్లి పూ జలు, దర్శనం చేసుకోవడం తరతరాలుగా సాం ప్రదాయాన్ని పాటించేవారని తెలిపారు. ఆ క్రమం లో దేవస్థానం మరమ్మతులు లేక శిథిలమవు తు న్న తరుణంలో అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణకుమారిని కలిసి గుడి పునరుద్ధరణకు విరాళం కోరగా తన సోదరి ఆశయాల మేరకు పుట్టిన ఊరికి విద్య, వైద్యం, ఆధ్యాత్మిక విషయా లలో అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో రెండున్నర లక్షల రూపాయలు నగదు అందజేయడంతో గ్రామ స్తులు కమిటీగా ఏర్పడి వారి పర్యవేక్షణలో ఈ పనులు పూర్తి చేసుకున్నారని ఆయన తెలిపారు. త్వరలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆలయాన్ని ట్రస్ట్ చైర్మన్ కృష్ణకుమార్ చేతుల మీదుగా పునఃప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## సర్వే పూర్తయింది



**కోవూరు , ఆగస్టు22 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి ఓటరు నమోదు పరిశీలకు సంబంధించిన ఇంటింటి సర్వే సోమవారంతో పూర్తయిందని , దీనికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నా వెంటనే సంబంధిత తహసీల్దార్‌కు తెలియపరచాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఈ సర్వేకు సంబంధించి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 323 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, దీనికి సంబంధించి మొత్తం ఓటర్లు 268628 కాగా సోమవారం నాటికి 26 4823 ఓటర్ల వెరిఫికేషన్ పూర్తయిందని మొత్తం 98.58 శాతం ఈ సర్వే పూర్తికావడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి రాజకీయ పార్టీల నాయకులకు ఏమైనా సందేహాలు ఉన్నా, అనుమానాలు ఉన్నా వెంటనే వాటిని నివృతిచేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో తహసీల్దార్లు ఈ. రమాదేవి, శ్యామ్ సుందర్‌రాజు, వి. సుధీర్, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, ఇలియాజ్, అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం తగదు



**కోవూరు , ఆగస్టు22 ప్రభాతవార్త :** గ్రామ సచి వాలయాల్లో పనిచేసే సంక్షేమ శాఖ ఉద్యోగులు వా రికి ఇచ్చిన బాధ్యతలను పారదర్శకంగా నిర్వ హించాలని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో మంగళవారం కోవూరు, దగదర్తి, ఇందుకూరుపేట, తోట పల్లిగూడూరు, ముత్తుకూరు మండలాలకు సంబం ధించిన సాంఘిక సంక్షేమ శాఖ సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి వారి పరిధిలో జగనన్న విద్యాదీవెన, వసతి దీవె నలకు సంబంధించి నూరుశాతం సమాచారం త ప్పక ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఆ వివరా లను పరిశీలించుకోవాలన్నారు. ప్రభుత్వం కేటా యించిన బాధ్యతల పట్ల నిర్లక్ష్యం చూపకుండా సకాలంలో విధులు నిర్వహించాలన్నారు. స్పంద నలో వచ్చే అర్జీల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని తగు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో సంక్షేమాధికారులు రాంబాబు, నాగరాజు, వెంకట్రావు, ఉన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు22 ప్రభాతవార్త:** కోవూరు మండలంలోని పడుగుపాడు పోతిరెడ్డిపాలెం, గంగవరం, చెర్లోపాలెం , కోవూరు, ఇనమడుగు, వేగూరు గ్రామాల్లో 25వ తేది వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని మండల పరి షత్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఆధార్ కేంద్రానికి ఇద్దరు సచివాలయ ఉద్యోగులు, ఇద్దరు వలంటీర్లు ఆయా కేంద్రాల్లో తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ఆధార్ సంబంధించి ప్రజలు కూడా ప్రస్తుతం నిర్వహిస్తున్న క్యాంపులను వారు సద్వినియోగం చేసు కోవాలన్నారు. 25వ తేది వరకు పైన పేర్కొన్న పంచాయతీల్లో ఈ ఆధార్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందన్నారు.

## బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలి



**కోవూరు , ఆగస్టు22 ప్రభాతవార్త :** బాలింతలు గర్భవతులు తప్పనిసరిగా బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైదుయలు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం లేగుంట పాడు గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు గర్భవతుల్లో రక్తహీనత ఉందని, దీనికి సంబంధించి పాలు, గుడ్లు, ఆకుకూరలు, ఐరన్ మాత్రలు వైద్యుల సలహాలను తప్పక తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉంటే కాన్పు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కేంద్రాలు అందించే పౌష్టికాహారంతో పాటు గ్రామాల్లో లభించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన గర్భవతులకు సూచించారు. అదేవిధంగా దీర్ఘకాలిక రోగంతో బాధపడేవారు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా సన్మానం



**కోవూరు , ఆగస్టు22 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రాంతీయ పశువైద్యశాలలో మంగళవారం జిల్లా స్థాయిలో కలెక్టర్ చేతుల మీదుగా అవారునడ పొందిన డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టి. సోమయ్య, ఏవీహెచ్ సజ్జాద్‌లను పశువైద్యశాఖ ఏడీ కృష్ణమౌర్య ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అదేవిధంగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ విజయకుమార్‌ను కూడా ఈ సందర్భంగా శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాడి రైతులు, పశువైద్య సిబ్బంది, సహాయకులు ఉన్నారు.

## మణిపూర్‌లో దాడులకు పాలుపడిన వారిని కఠినంగా శిక్షించాలి

## బుచ్చిలో శాంతి ర్యాలీ



**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** మణిపూర్ ఘటనకు నిరసనగా బుచ్చిరెడ్డిపాళెంలో యునైటెడ్ క్రిష్టయన్ ఫెలోషిప్ ఆద్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న చర్చి వద్ద నుండి పెద్ద ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మోర్ల మురళీ,కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్,మైనార్టీ నాయకులు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు అల్లాబక్ష,పర్రిదేవదానం, గంటా జాన్‌పాల్, మడారి.రవి, కుడారి ప్రసాద్, ప్రభుకుమార్, జాన్సన్,ఎజ్రా,పచ్చామదు, బీమతాటి వెంకటరమణయ్య,పర్రిబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. మణిపూర్‌లో చర్చిని ప్రభుత్వం తిరిగి నిర్మాణం చేయించాలని వారు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షులు తిరపతయ్యకు ఘనసన్మానం



**సీతారామపురం ఆగష్టు 22 ప్రభాతవార్త** మారంరెడ్డిపల్లి ప్రాదమిక సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రామిశెట్టి తిరుపతయ్యను స్ధానిక సొసైటీ కార్యాలయంలో చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి కలిశారు. రామిశెట్టి తిరపతయ్యకు శాలువాకప్పిసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండల వైసిపిలో అందరి నాయకులతో సత్సంబంధాలు మంచి పరిచయాలు కలిగిన వ్యక్తి రామిశెట్టి అని ఆయనకు సొసైటీ చైర్మన్ పదవి రావడం సంతోషమన్నారు. చిననాగంపల్లి పంచాయితీ పరిధిలోని రైతుల అభివృద్ధికి సొసైటీ తరపున సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ వైసిపినాయకులు దుగ్గిరెడ్డి చిన కొండారెడ్డి,మాజీ వైసిపి మండల కన్వీనర్ పాణ్యం రమణయ్య, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నుండి 3 వేలు పెన్షన్



**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 16 వవార్డులో గడగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం స్దానిక కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జనవరి నుండి పెన్షన్ 3 వేలు చేయనున్నట్లు వారు తెలిపారు. గడగడపకు కార్యక్రమానికి ప్రజలు విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. 2024లో మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కానున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గడగడపకు ఎమ్మెల్యే వెల్లే కా ర్యక్రమం కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గడగడపకు కార్యక్రమంలోనిదేనని ఆయన చెప్పారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమం చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భా గంగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల మురళీ, తహసిల్దారు సుధీర్, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్‌యాదవ్,కంఠా అనంతమ్మ,పుట్టా లక్ష్మీకాంతమ్మ,మోర్ల జయంతి,యా నాదిరెడ్డి ,హౌసింగ్ ఏఇ పెంచలయ్య,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, డాక్టర్ అల్లాబక్ష బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్ ,సెక్రటరీ కృపాకరం,సచివాలయ సిబ్బంది,వాలింటరీలు వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి కొండాపురం మండల కన్వీనర్‌గా రవీంద్ర



**కొండాపురం,ఆగస్టు 22 ప్రభాతవార్త** కొండాపురం మండల వైసిపి కన్వీనర్‌గా చిమ్మిలి రవీంద్రను నియమించినట్లు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల కన్వీనర్ పదవిని అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మండలంలో గ్రూపు రాజకీయాలకు తావులేకుండా వైసిపి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కొండాపురం మండలాన్ని వైసిపి కంచుకోటగా తయారు చేస్తానన్నారు. సీనియర్ నాయకులసలహాలు,సూచనలు తీసుకొనిపార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యక్రమాలు ముందుండి సజావుగా జరిగే విధంగా చూస్తానని తెలిపారు.

## రాజకీయాల్లోకి ఇసుక, మట్టి అమ్ముకోవడానికి రాలేదు




**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త** రాజకీయాల్లోకి ఇసుక, మట్టి, నీళ్ల అమ్ముకోవడానికి రాలేదని, కేవలం ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే వచ్చానని పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్(పిఎస్ఆర్) వ్యవస్థాపకులు పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. నేను చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు పడ్డానని తెలిపారు. నేను పడినట్లు నా నియోజకవర్గ ప్రజలు ఎవరు కూడా పడకూడదని నా సొంత నిధులతో గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా గ్రామాలలో వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా అవసరాలు వున్నా తీర్చేందుకు ఎల్లవేళలా సిద్ధంగా వున్నానన్నారు. రాజకీయాలలోకి సంపాదించడానికి రాలేదని చెప్పారు. ఉన్నదానిలో సహాయం చేయడానికి వచ్చానే తప్ప ఇంకేమి కాదని తెలిపారు. నా రాజకీయ జీవితంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నా చిన్నతనంలో కరెంటు లేక వీధి లైట్లు కింద చదువుకోవాల్సి వచ్చిందన్నారు. ఆ లైట్లు కూడా సరిగా వెలిగేవి కాదని చదువుకోవడానికి ఎంతో ఇబ్బందులు పడేవాడనని తెలిపారు. అటువంటి కష్టాలు ఎవరు పడకుండా వుండేందుకు ప్రతి గ్రామంలోని కూడళ్ళలో వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మాముడూరులో వైద్యశిబిరం



**చేజర్ల, ఆగస్ట్22ప్రభాతవార్త:** చేజర్ల మండలం లోని మాముడూరు లో మంగళవారం నెలూరు లోని కిమ్స్ హాస్పెటల్ వైద్య బృందంతో ఉచి త వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పలు రోగులను వైద్యపరిక్షలు నిర్వ హించిమందులు పంపిణీ చేశారు. సుమారు 132మంది గ్రామస్తులు వైద్య శిబిరానికి హాజర య్యారు. వైద్యశిబిరంలో జనరల్ సమస్యలు, దంతసమస్యలను పరిక్షించి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వై ద్యాధికారులు ఇ.రమాదేవి, టివి సాయిజ్యోతి ర్మయి , సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం, సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం



**వింజమూరు,ఆగస్ట్22ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమం, సుపరిపాలన జగనన్న తోనే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని 1వ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి నాలుగేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, లబ్ధిని వివరిస్తూ మరో దఫా వైసిపిని ఆశీర్వదించాలని రాజగోపాల్‌రెడ్డి అభ్యర్థించారు. నియోజకవర్గంలో ఇటీవల తన ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన వస్తున్నదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి రాష్ట్రంలో గమనిస్తున్నారా లేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమం పరుగులెత్తుతుందన్నారు. కుల,మత, వర్గ విభేదాలు లేకుండా పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి పథకాలను అందిస్తున్నారు. రాష్ట్రంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపి ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం గడపగడపకు మన కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను యుద్ధ ప్రాతిపధికన చేపట్టాల్సిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు .అన్ని ప్రాంతాల అభివృద్ధి జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, ముస్లిం మైనార్టీ సభ్యులు షేక్ కాలేషా , మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, కర్నాటి రామిరెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ఆలీ, నజీర్, గోపిరెడ్డి రమణారెడ్డి, కె.వెంకటేశ్వర్లురెడ్డి, నీలం సంజీవరెడ్డి, పల్లా మధు, సోషల్ మీడియా కన్వీనర్ అంకినపల్లి నర్సింహారెడ్డి, శివారెడ్డి , తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఓ రాజేష్‌బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాకిచెర్ల సచివాలయంలో ఆధార్ క్యాంప్

**ఉలవపాడు,ఆగస్టు22,ప్రభాతవార్త** మండలంలోని చాకిచెర్ల సచివాలయంలో ఈ నెల 23,24 తేదీల్లో రెండురోజుల పాటు ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎల్ చెంచమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ అప్డేట్ చేయించుకోవలసిన వారు,చిన్నపిల్లలకు ఆధార్ అప్డేట్ చేయించవలసిన వారు ఈ ఆధార్ క్యాంప్‌లో ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న బాలలందరికీ ఆధార్ కార్డు తీయించుకునేలాగా సంబంధిత అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు తల్లిదండ్రులుతో మాట్లాడి తప్పనిసరిగా ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు.

## ముఖ్యమంత్రిగా మరలా జగన్మోహన్‌రెడ్డి కావాలని కోరుకుంటున్నారు



**కావలి రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త** ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా కూడా సియం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 168వ రోజు ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వారికి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి తెలియజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల్లో, పాదయాత్రలో ము ఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి మరొకరు ఎవరు లేరన్నారు. ప్రజలు అండగా వుండి రానున్న ఎన్నికలలో ఆయనను మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి సిద్దంగా వుండాలని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. సచివాలయాలకు నిధులు మంజూరు చేసి గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి జగనన్న పాటుపడుతున్నారన్నారు. కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే నా ధ్యేయమన్నారు. ప్రతి ఒక్కరు వైసిపిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి తొలుత ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి సర్పంచ్ దేవరపల్లి రాధిక ఘనస్వాగతం పలికారు. గౌరవరం సర్పంచ్ దేవరపల్లి రాధిక, ఎంపిడివో ఎ.వి.కృష్ణమోహన్‌రావు, ఎపియం కాంతారావు, వైసిపినాయకులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి,చింతంబాబుల్‌రెడ్డి,సురే శ్రీనివాసులురెడ్డి, వెంకట రమణారెడ్డి, కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, దేవరపల్లి మహేంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన ఫ్లెక్సీచించి వేతపై పోలీసులకు పిర్యాదు

**వెంకటాచలం ఆగస్టు 22 ప్రభాతవార్త** జనసేన సర్వేపల్లి నియోజకవర్గ నాయకుడు బొబ్బపల్లి సురే ష్‌నాయడు సర్వేపల్లి క్రాస్ రోడ్డు,తిక్కవరప్పాడు వద్ద జన సేన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు జన సేన ఫ్లెక్సీలు చించి వేయడంతో మంగళవారం చిరంజీవి యువత,పవన్ కళ్యాణ్ యువతతో కలిసి సురేష్‌నాయడు వెంకటాచలం పోలీసులకు ఫ్లెక్సీలు చించి వేయడంపై పిర్యాదు చేశారు.ఇప్పటికే అనేక సార్లు జనసేన ఫ్లెక్సీలు చించి వేయడంపై పిర్యాదు చేశామని ఇకనైనా ఇలాంటి పునరావతం కాకుండా చర్యలు



చేపట్టాలని కోరారు. రహీం ఖాజా, అశోక్, సుమన్, శ్రీహరి, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి



**ఆత్మకూరు, ఆగస్ట్22ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గత నాలుగుసంవత్సరాల పాలనలో 105కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద అందేశారన్నారు. విద్యాభివృద్ధికి పెద్దపీటవేస్తూ ముఖ్యమంత్రి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అమ్మఒడి పథకం ద్వారా నాలుగేళ్ళుగా విద్యావ్యవస్థలో ఎంతో మార్పు జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థను పక్క రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా విదేశాలు, వివిధ రాష్ట్రాల్లో ఉన్న మన ప్రాంత ప్రజలందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి అవసరమైన అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధమవుతునాన్నన్నారు. ఎడిఎఫ్ ద్వారా ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ నిర్మాణంతోపాటు డిజిటల్ లైబ్రరరీ , క్లాస్‌రూంలు ఏర్పాటు చేస్తున్నారని ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు చేసేందుకు సమాయత్తమవుతున్నారన్నారు.ఇలా అందరి సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ముఖ్యమంత్రిని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని మరో మారు గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వసతులతో వినియోగంలోక్కి ఇండోర్ స్టేడియం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 22,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలం మొగళ్లపాలెంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండోర్ స్టేడియాన్ని అన్ని వసతులతో వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాసాధికార సంస్థ అధికారులను ఆదేశించారు. క్రీడాకారులకు అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. కలెక్టర్ వెంట సెట్నెల్ సీఈఓ నాగరాజు కుమారి, ఆర్డీఓ మలోల, చీఫ్ కోచ్ ఎతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, జరిమాన

**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 22,ప్రభాతవార్త** నెల్లూరు టౌన్ పరిధిలోని సీఏఎం స్కూల్ ఆవరణం నందు గల దర్గా దగ్గరలో ఏ1 ఖాజా, మరికొందరు గంజాయి తాగుతున్నారని దర్గాలో ముజావర్‌గా పనిచేస్తున్న మృతుడు గమణించి ఇక్కడకు రావద్దని హెచ్చరించగా మనసులో పెట్టుకొని పథకం ప్రకారం హత్య చేయగా ముద్దాయిపై చిన్న బజార్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి తగిన సాక్ష్యాలను పొందుబరచగా ప్రాసిక్యూషన్ వారు నేరం రుజువు చేయడంతో నేడు మూడో అదనపు జిల్లా కోర్టు వారు ముద్దాయికి జీవిత ఖైదు, రూ.3వేలు జరిమాన విధించడం జరిగింది.ఈ కేసును అప్పటి చిన్న బజార్ సీఐ సురేంద్రబాబు దర్యాప్తు చేసి చార్జ్‌షీట్‌దాఖలు చేశారు. సదరు కేసును నెల్లూరు జిల్లా కోర్టు జడ్జీ ఎల్.తేజోవతి విచారణ పూర్తి చేసి నేడు ముద్దాయికి జీవిత ఖైదు, రూ.3వేలు జరిమాన విధించారు. పై కేసును వాధించడంలో ప్రతిభ కనపరిచిన అడిషనల్ పీపీ కేఎల్ నారాయణని, కేసు విచారణ, సాక్ష్యాలు పొందుపరచడంలో ప్రతిభ కనపరిచిన విచారణ అధికారి అప్పటి చిన్న బజార్ సీఐ సురేంద్రబాబుని, కోర్టు మానిటరింగ్ ఎస్సై డేవిడ్ దాస్‌ని, కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# రూరల్‌లో రౌడీయిజానికి తావు లేదు



**నెల్లూరు సిటీ, ఆగస్టు 22,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రౌడీయిజానికి తావు లేకుండా ప్రశాంతంగా ఉందని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 23వ డివిజన్ చలపతి నగర్‌లో మంగళవారం కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాటాడుతూ ఈ డివిజన్‌లో 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. వైసపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ డివిజన్ అభివృద్ధి కోసం రూ.5.25కోట్లు ఖర్చు చేసి నట్లు చెప్పారు. మరో కోటి రూపాయలు డివిజన్‌కు కేటాయిస్తున్నామని, అవసరం అయితే ముఖ్యమంత్రితో మాట్లాడి మరిన్ని నిధులు తెస్తామని చెప్పారు. ఇది ఎక్స్‌టెన్షన్ ఏరియా కావడం వల్ల ఇక్కడ అవసరాలు చాలా ఉన్నాయని, గతంలో ఇక్కడ లేఅవుట్లు వేసిన వారు కనీసం రోడ్లు కూడా వేయలేదన్నారు. ప్రస్తుతం మాత్రం రోడ్లు, డ్రైన్లు తప్పనిసరి చేశామని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఇంటికే చేరుతున్నాయని తెలిపారు. ఒక పక్క సంక్షేమం,మరోపక్క అభివృద్ధి చేస్తున్నప్పటికి అభివృద్ధి జరగడం లేదని ప్రచారం చేయడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌ను, మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు మూలె విజయభాస్కర్‌రెడ్డి, అవినాష్, మోబీన, జడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, మేఘనాథ్ సింగ్, యేసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ వార్షిక ఉత్సవాలు

**తోటపల్లిగూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త** మండలంలోని వరిగొండ గ్రామంలో వెలిసిన శ్రీ పోలేరమ్మ గ్రామ దేవత వార్షిక ఉత్సవ వేడుకలు మంగళవారం భక్తుల కోలాహాలాల మధ్య వైభవంగా నిర్వహించారు. స్థానిక భక్తులు సేవాభిమాని నిత్యం ప్రజా సేవలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి, గ్రామస్తుల సహాయ సహకారాలతో శ్రీ పోలేరమ్మ మాత ఉత్సవం తప్పెట్లు, తాళాలు, మేళాలు సాంస్కృతిక ప్రదర్శనల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో దశాబ్దాలుగా వెలిసిన శ్రీ పోలేరమ్మ దేవతను స్థానిక దైవ భక్తులు దివంగత తిరుమూరు సుధాకర్‌రెడ్డి శిలగా ఉన్న రూపాన్ని ఆలయంగా తీర్చిదిద్ది సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహిస్తున్నారు. 2016 ఫిబ్రవరి 21న ముఖద్వారం సుందర రూపంగా తీర్చిదిద్దారు. వారి కుటుంబీకులు ప్రోత్సాహంతో సన్నారెడ్డి వెంకటరెడ్డి ఈ ఆలయ బాధ్యతలను సంరక్షిస్తున్నారు. నిత్యం పూజలతో పాటు వార్షిక ఉత్సవాలు అన్నదానం నిర్వహించడం ఆచారంగా కొనసాగుతుంది. గ్రామాన్ని అంటు వ్యాధుల భారి నుంచి కాపాడటమే కాక దుష్టశక్తులను తరిమి కొట్టగలదన్న నమ్మకం విశ్వాసం భక్తులలో ఉన్నాయి. మొత్తంగా గ్రామ దేవతలు 101మందిలో శ్రీ పోలేరమ్మ ఒక దేవతగా గ్రామాలలో వెలసి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.



# డాక్టర్ కిషోర్స్‌రత్నంలో జాతీయ నౌకాదళ అవగాహన సదస్సు

**నెల్లూరు, ఆగస్టు22 ప్రభాతవార్త-విద్య** మంగళవారం నగరంలోని స్థానిక సరస్వతి నగర్ డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో జాతీయ నౌకాదళ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ నావికాదళ నావి కమాండర్స్ వి.ప్రసన్న, సిహెచ్.షెట్టి లు పాల్గొని ప్రతి విద్యార్థి దేశ రక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశ రక్షణలో ఉండే ఉజ్వల భవిష్యత్, ఉపాధి అవకాశాలు, సైనిక వ్యవస్థ, నావికాదళ సిబ్బంది జీవన విధానం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు. అనంతరం కమాండర్స్‌ని రత్నం విద్యాసంస్థల జిఎం రామారి_ నాయుడు శాలువాలతో పుష్ప గుచ్చాలు అందించి సత్కరించారు. డాక్టర్ కిషోర్ రత్నం విద్యార్థులు, రోషిణి రత్నం విద్యార్థులు, కిషోర్స్ రత్నం హైస్కూలు విదా ర్యర్థులు, మేనేజర్‌అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ శివకుమా ర్,ప్రపూర్ణ,



మణి మాల,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

---

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**రాపూరు, ఆగష్టు22ప్రభాతవార్త** సెప్టంబరు నెల 8వ తేది వెంకటగిరిలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను వెంకటగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట కమ్యూనిటీ డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్,తిరుపతి జిల్లా వైసిఎ ఆధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. మంగళవారం రాపూరులోనితెలుగుగంగ అతిధిగృహంలో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనినిరుద్యోగ యుమత కోసం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయనున్న ఈ మేళాలో 40 కంపెనీలకుచెందిన ప్రతినిదులు పాల్గొంటారన్నారు. పదవ తరగతి నుండి ఆపైన చదువుకున్న ప్రతి ఒక్కరు జాబ్ మేళాకు చెందినబ్రోచర్‌లో వున్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలోజిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, రాపూరు సొసైటీ మాజీ ఆధ్యక్షుడుచెన్ను బాస్కర రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, వైసిపి నాయులు బత్తిన పట్టాభి రామి రెడ్డి, తదితరులున్నారు.



# దళితుడి చెట్లు అక్రమంగ నిరికివేత



**జలదంకి, ఆగస్ట్22, ప్రభాతవార్త:** తాతల,తండ్రులననాటి దళితుడికి చెందిన చెందిన చెట్లు నరికివేయడమే కాకుండా అదేమని ప్రశ్నించినందుకు తూలనాడుతు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆదిరెడ్డిపాళానికి చెందిన కొండల్‌రావు ఆవేదనవ్యక్తంచేస్తున్నాడు.జలదంకి మండలం చామాదల పంచాయతీ పరిధిలోని గ్రామ దళితవాడకు చెందిన కొండల్‌రావుకు ఎన్నో ఏళ్ళనుంచి ప్రభుత్వభూమి కొంత ఆదీనంలో వుంది.ఆపొలం గట్టున తాటిచెట్లు ఏపుగ పెరిగాయి.అయితే గ్రామరైతు ఆవునరామకృష్ణారెడ్డి ఇటీవల ఉన్నపళంగ నరికివేశాడు.గుర్తించిన కొండల్‌రావు దీనిపై ప్రశ్నించాడు.దీంతో రైతు కనీసం సమాదానంకూడా చెప్పకుండ ఎవరి చెప్పుకుంటావో చెప్పుకోమని నిర్లక్ష్యంగ మాట్లాడాడని బాదితుడి ఆరోపణ.చేసేదిలేక జలదంకి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదుచేశాడు.విచారించి తగున్యాయం చేయాలని ఫిర్యాదులో వేడుకున్నాడు.

# ప్రభుత్వభూమి ఆక్రమణపై ఆర్.డి.ఓ విచారణ



**జలదంకి, ఆగస్ట్22, ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక కాకమ్మ చెరువు లోతట్టుప్రాంతంలో ప్రభు త్వభూమి ఆక్రమించారన్న ఫిర్యాదుపై కావలి ఆర్.డి.ఓసీనానాయక్ మంగళవారం విచారణచేపట్టారు.గ్రామానికి చెందిన వి.వెంకట్రామిరెడ్డి భూమిని ఆక్రమించి ఆప్రాంత రైతులు స్వఛ్చందంగ ఏర్పాటు చేసు కున్న రోడ్‌నుకూడా తొలగించి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కొందరు రైతులు ఇటీవల ఫిర్యాదు చేశా రు.దీనిని ఫురష్కరించుకొని ఆర్.డి.ఒ పొలాలను పరిశీలించారు.

రైతులతో మాట్లాడారు.ఎంత ఆక్రమణలో వుంది వంటి వాటిని చూడడమేకాకుండా క్రిందిప్రాంతంలో స్మశానస్తలానికి వెళ్ళేబాట కుచించుకుపోవడం గుర్తించారు.

ఆక్రమణదారుడితో ఫోన్‌లో మాట్లాడి వివరణకోరాడు.వెంటనే ఆక్రమణను తొలగింపుకు చర్య లుతీసు కోవాలని తహసిల్‌దార్‌ను పద్మావతికిని ఆదేశించాడు.ఆయనవెంట వి.ఆర్.ఒ బాలకోటయ్య ,ఆర్.ఐ శ్రీనివాసులు.తదితర రెవెన్యూ సిబ్బంది వున్నారు,

**సచివాలయ తనిఖీ...**అనంతరం ఆర్.డి.ఒ బ్రాహ్మణక్రాక సచివాలయాన్ని తనిఖీచేశాడు.రికార్డులను పరిశీ లించి సిబ్బంది పనితీరుపై ఆరాతీశాడు. ఫిర్యాదుల ఏమైనా పెండింగ్‌లో వున్నాయా రైతలకు అందిస్తున్న సేవలు తదితరాలను అడిగితెలుసుకున్నాడు.విదులలతో అలసత్వం వహించకుండా భాద్యతలు సక్రమంగ చేపట్టాని సైసించారు.